## ధరణితోనే భూములకు భద్రత పెరిగింది



నర్సంపేట రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ధరణితోనే భూములకు భద్రత పెరిగింది. కాంగ్రెస్ ధరణి తీసేస్తామని అంటోంది. అంటే రైతులకు తిప్పలు పెట్టుడే. ధరణి వచ్చిన తర్వాతే అడ్డదారులు తొలగిపోయాయి. దళారుల ప్రమేయం, లంచాలు లేకుండా రిజిస్ట్రేషన్ ఫీజుతో పట్టాలు అందుకుంటున్నాం. ధరణితో నకిలీ రిజిస్ట్రేషన్లకు అవకాశం లేకుండా పోయింది. తహసీల్దార్ కార్యాలయంలో యజమాని వేలిముద్రతో పక్కాగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి వ్యవస్థ బాగుంది. కాంగ్రెస్ కొత్త వ్యవస్థ మాకు ఏమాత్రం వద్దు.

***- సంకటి గణపతిరెడ్డి, రైతు, దాసరిపల్లి, నర్సంపేట మండలం***

## కాంగ్రెస్ వస్తే వ్యవసాయం నాశనమే..



ఖానాపురం: అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ వ్యవసాయాన్ని నాశనం చేయాలని చూస్తున్నది. మూడు గంటల కరంటుతో రోజుకు ఎన్ని ఎకరాలకు నీరందించవచ్చో రేవంత్‌రెడ్డికి తెలుసా? అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నరు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రంలో 24గంటల కరెంట్ ఇస్తున్నారు. రైతులకు చాలా మేలు జరుగుతున్నది. ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే కరంటు వాడుకుంటున్నాం. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు ఉండేవి. ఇప్పుడు కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే మళ్లీ పాతరోజులు రావడం ఖాయం.

***- తోటకూరి కుమారస్వామి, రైతు, ఖానాపురం***





నర్సంపేట పట్టణంలోని 17వ వార్డులో ప్రచారం



గులాబీ కండువా కప్పి నర్సంపేట 17వ వార్డు యువకులను ఆహ్వానిస్తున్న పెద్ది



నర్సంపేట రూరల్ : ఇటుకాలపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు

# కాంగ్రెస్ వస్తే చిమ్మ చీకట్లే..

**'పెద్ది' తరఫు ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు**

నర్సంపేట, నవంబర్ 23: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చిమ్మ చీకట్లేనని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు. స్థానిక వార్డుల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందినవారు ప్రతి ఇంట్లో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ సీఎం కేసీఆర్‌కు అండగా ఉన్నారని తెలిపారు. నర్సంపేటలో ఎమ్మెల్యే పెద్దితోనే అభివృద్ధి సాధ్యమైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని చెప్పారు. ప్రజలు మళ్లీ ఎమ్మెల్యే పెద్దిని గెలిపించాలని కోరారు. నల్లా మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోళ్యానాయక్, దార్ల రమ పాల్గొన్నారు.

### అభివృద్ధికి మద్దతు పలకాలి



పెద్ది సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన చల్లా కరుణాకర్

నర్సంపేట రూరల్: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి మద్దతుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని గ్రామాల్లో ప్రచారం జోరుగా కొనసాగింది. మండలంలోని గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, ఎంపీటీసీ బండారి శ్రీలత-రమేశ్, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి, పత్రి కుమారస్వామి, అన్న రాజమల్లు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. మాధన్నపేటలో సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, ఎంపీటీసీ ఊడ్గుల రాంబాబు గౌడ్, ఉప సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ ఆకుతోట కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జి కడారి కుమారస్వామి, తడిగొప్పుల మల్లేశ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ముత్తోజిపేటలో సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాయిశెట్టి బుచ్చయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి తాళ్లపెల్లి రాంప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇటుకాలపల్లిలో సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్య వీరన్న, ఉప సర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, వినయ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. రాజుపేటలో సర్పంచ్ దస్రూ, ముఖ్యనాయకులు రమేశ్, రాజు, సాంబయ్య, సురేశ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.



గురిజాలలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



ముత్తోజిపేటలో ప్రచారంలో సర్పంచ్, కార్యకర్తలు



నర్సంపేట: 15వ వార్డులో మహిళల ప్రచారం

# జోరుగా ఇంటింటా ప్రచారం

నెక్కొండ, నవంబర్ 23: మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం జోరుగా కొనసాగింది. సొసైటీ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో పలు వీధుల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిందిగా కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం రావద్దన్నారు. అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కు పట్టం కట్టాల్సిందిగా కోరారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్‌నభి, చల్లా చెన్నకేశవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, వార్డు మెంబర్ తోట సాంబయ్య, గరికపాటి కృష్ణారావు, దుగ్గి వెంకట్‌రెడ్డి, కారింగుల సురేశ్, పొడిశెట్టి సత్యం, బొడ్డపెల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్ పాల్గొన్నారు.



నెక్కొండలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారంలో సొసైటీ చైర్మన్ మారం రాము

## రేపు మంత్రి హరీశ్‌రావు రోడ్‌షో

నెక్కొండ, నవంబర్ 23: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం నెక్కొండలో రోడ్ షో నిర్వహించనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని గురువారం సాయంత్రం పరిశీలించారు. నెక్కొండ-వరంగల్ రోడ్‌లో హెలిప్యాడ్ ఏర్పాటుకు బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. హెలిప్యాడ్ స్థల పరిశీలనలో ఎంపీపీ జాటోత్ రమేశ్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పీపీ అబ్దుల్‌నబి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, గుంటుక సోమయ్య, మండల నాయకుడు అన్నమనేని సంతోశ్ ఉన్నారు.



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ జాటోత్ రమేశ్, నాయకులు

## 'పెద్ది'ని గెలిపిస్తే పంట కాల్వలకు మరమ్మతులు

ఖానాపురం, నవంబర్ 23: బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ వల్లెపు సోమయ్య కోరారు. పెద్ది గెలుపును కోరుతూ గురువారం మనుబోతులగడ్డలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ పెద్ది పాకాలకు గోదావరి జలాలను తీసుకువచ్చారని, మళ్లీ గెలిపిస్తే పాకాల పంటకాలువలకు శాశ్వత మరమ్మతులు చేయిస్తాడని తెలిపారు. పనులు చేసే నాయకులకే ప్రజలు పట్టం కట్టాలని, కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలకు ప్రజలు మోసపోవద్దని కోరారు. మండల కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, బాలు పాల్గొన్నారు.



మనుబోతులగడ్డలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## నేడు దుగ్గొండిలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

నర్సంపేట, నవంబర్ 23: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రచారం శుక్రవారం దుగ్గొండి మండలంలో కొనసాగనుంది. ఉదయం 7గంటలకు కేశవపురం, 8గంటలకు లక్ష్మీపురం, 9గంటలకు బంధంపెల్లి, 10కి దేశాయిపల్లి, 11కు గుడిమహేశ్వరం, 12కు జాఫర్‌పల్లి, ఒంటిగంటకు తొగరురామయ్యపల్లె, 3కు స్వామిరావుపల్లి, 4కు మైసంపల్లి కాలనీ, 5కు మైసంపల్లి, 6కు గోపాలపురం, 7కు గొల్లపెల్లి, 8కు దుగ్గొండిలో ప్రచారం ఉంటుందని పార్టీ నాయకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## జడ్పీ ఫ్లోర్‌లీడర్ పరామర్శ

నెక్కొండ, నవంబర్ 26: మండలంలోని అలంకానిపేట సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి అమ్మమ్మ శతాధిక వయోవృద్ధురాలు చీకటి శాంతమ్మ గురువారం మృతిచెందగా ఆమె భౌతికకాయంపై జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఎంపీపీ జాటోత్ రమేశ్, జడ్పీటీసీ లావుడ్య సరోజా హరికిషన్, మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ గుంటుక సోమయ్య, ఎంపీటీసీ కర్నూరపు శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చీకటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య ఉన్నారు.